క్లుప్తంగా

కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతుంది



శిక్షణ తరగతులను పరిశీలిస్తున్న రామస్వామి

హుస్నాబాద్: మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని జిల్లా అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారి రామస్వామి అన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బాలికలకు నిర్వహిస్తున్న కరాటే శిక్షణ తరగతులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ తరగతులు బాలికలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడతాయన్నారు. కరాటే ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యంతో పాటు మనోధైర్యం పెంపొందుతుందని చెప్పారు. కరాటే మాస్టర్ కంటి రాజును అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయుడు వీరారెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛ దుబ్బాకే లక్ష్యం



పనులను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాకటౌన్: స్వచ్ఛ దుబ్బాకే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాలించాలన్నారు. రోజు ఇంటి వద్దకు వచ్చే చెత్త బండి సిబ్బందికి మాత్రమే చెత్త అందించాలని సూచించారు. ఎవరైనా రోడ్లపైనా లేదా మురుగు కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రానికి చెందిన మల్లిగారి సుధాకర్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.39 వేల చెక్కును గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారుడి తరఫున ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంటి, పట్టణ కార్యదర్శి తిరుపతి, నాయకులు ఇన్నారెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



పనులు ప్రారంభిస్తున్న హరికృష్ణ

నంగునూరు(సిద్దిపేట): గ్రామాల అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరయ్యేలా కృషిచేస్తామని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ అన్నారు. ఘణపూర్‌లో సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయన్నారు. అనంతరం బద్దిపడగలోని రాజరాజేశ్వరాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, శంకర్, బొమ్మల యాదగిరి, ఎల్లం, భాస్కర్, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, యాదగిరి, రమేశ్, కృష్ణ, తిరుపతి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

త్రిశక్తి క్షేత్రంలో నర్సారెడ్డి పూజలు



పూజల్లో పాల్గొన్న నర్సారెడ్డి

గజ్వేల్: ప్రజ్ఞాపూర్‌లోని త్రిశక్తి క్షేత్రంలో గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులపై నిరసన

కోహెడరూరల్(హుస్నాబాద్): కోహెడ క్రాసింగ్ నుంచి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తిచేయాలని మండలంలోని వెంకటేశ్వరపల్లిలో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్ యేడాది కిత్రం పనులు మొదలు పెట్టి కంకరపోసి వదిలేశాడన్నారు. కంకరపోసి నెలల తరబడి వదిలివేయడంతో దుమ్మూధూళి రేగి ఇబ్బందులు పడుతున్నామని, రాళ్లు ఎగిరి పడటంతో గాయాలపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి పనులు వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శరత్, సంజీవ్, శ్రీనివాస్, మల్లారెడ్డి, సంపత్, లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

విద్యార్థులు నైపుణ్యాన్ని చాటాలి

సేవా భారత్ సంస్థ ప్రతినిధి జయంతి

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు చదువుతోపాటు తమలో ఉన్న నైపుణ్యాన్ని చాటి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సేవా భారత్ సంస్థ ప్రతినిధి జయంతి సూచించారు. బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం 'గృహోపకరణాల తయారీలో నైపుణ్యాభివృద్ధి' అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యశాల కన్వీనర్ డాక్టర్ ఉమారాణి, కో కన్వీనర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఇళ్లలో వినియోగించే ఫినాయిల్, ఫ్లోర్ క్లీనర్, లిక్విడ్ సోప్, డిటర్జెంట్, రూమ్ ఫ్రెషనర్, హ్యాండ్ వాష్ వంటి ఉత్పత్తులను తయారు చేసేవిధానం గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కమలా క్రిస్టియాన, శ్రీలత, లక్ష్మి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలను చూపుతున్న విద్యార్థినులు

అడ్డదిడ్డం.. ఆగమాగం

రాజీవ్ రహదారి పక్కన ఉన్న ఓ హోటల్ వద్ద వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో ఇబ్బందికరంగా మారింది. కుకునూరుపల్లి మండలంలోని మేదినీపూర్ శివారులోనిది ఈ పరిస్థితి.

- ఇష్టానుసారంగా పార్కింగ్
- పట్టించుకోని అధికారులు, పోలీసులు

కొండపాక(గజ్వేల్): హైదారాబాద్ నుంచి సిద్దిపేట, కరీంనగర్, కోరుట్ల, మెట్‌పల్లి, మంచిర్యాల, జగిత్యాల, గోదావరిఖని పట్టణాలకు నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. అయితే ఉదయం పూట టిఫిన్, మధ్యాహ్నం వేళలో భోజనాల కోసం ఆ హోటల్ వద్ద రాజీవ్ రహదారి పక్కన వాహనాలను ఇష్టానుసారం పార్కు చేస్తుంటారు. దీంతో వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకొంటున్నాయి. 15 రోజుల కిందట హోటల్ వద్ద పార్కు చేసిన కారును మరో కారు ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

పట్టించుకోని అధికారులు

రోడ్డు ప్రక్కన ఇష్టానుసారంగా వాహనాలను నిలిపివేస్తున్నా, తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. హోటల్ నిర్వాహకులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని చుట్టుపక్కల వారు చెప్తున్నారు. అధికారులు, పోలీసులు పట్టించుకొని వాహనాలు నిలిచిపోకుండా చూడాలని కోరుతున్నారు.



మేదినీపూర్ శివారులో రోడ్డుపక్కన నిలిపివేసిన వాహనాలు



హోటల్ వద్ద ఇటీవల జరిగిన కారు ప్రమాదం(ఫైల్)

అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



ప్రజ్ఞాపూర్‌లోని త్రిశక్తి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొంటున్న యాదగిరి

గజ్వేల్‌రూరల్: అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నాచగిరి దేవస్థాన పాలకమండలి మాజీ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ఆకాంక్షించారు. త్రిశక్తి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.25 వేలు విరాళం అందించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందన్నారు. న్యాయవాది అశోక్‌రెడ్డి, నాయకులు రాములు, రామరాజు, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కోసం బీఆర్ఎస్ పరోక్ష సహకారం

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ పరోక్షంగా సహకరించిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓటమే లక్ష్యంగా ఆ రెండు పార్టీలు లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయన్నారు. ఆ రెండు పార్టీలు ఓటర్లకు డబ్బులు పంచారని ఆరోపించారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీల పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుఖాయం అన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, సలీం, రాకేశ్, అనిల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అత్తు ఇమామ్

విద్యుత్‌కు అంతరాయం ఉండొద్దు

యూత్ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పరీక్షల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గోపీకృష్ణ అధికారులను కోరారు. గురువారం జిల్లా విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఎస్ఈ చంద్రమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రంజాన్ మాసం, విద్యార్థులకు పరీక్షలు, ఉగాది పండుగ, వేసవికాలం ఉన్నందున ఎలాంటి అవాంతరాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందేలా కృషి చేయాలని అధికారులను కోరారు. సరఫరాలో సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదులను త్వరతగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌రెడ్డి, సాయి ప్రతాప్, బాబు, నవీన్, రాకేశ్, శ్రీనివాస్, ప్రవీణ్, పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఈ చంద్రమోహన్‌తో మాట్లాడుతున్న గోపీకృష్ణ

సంక్షిప్త వార్తలు

◆ అధికార పార్టీ అసమర్థత వల్లే..

కొమురవెల్లి(సిద్దిపేట): అధికార పార్టీ నాయకుల అసమర్థత వల్లే వరి పొలాలు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ నాయకుడు ముత్యం నర్సింహులు విమర్శించారు. మండల కేంద్రంలో ఎండిపోయిన వరి పంటను గురువారం ఇతర నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు పట్టించుకోకపోవడం వల్లే తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి నీరు రాలేదన్నారు. తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు నీటిని తీసుకురావలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేశ్, శ్రీధర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ 10న మిలియన్ మార్చ్

గజ్వేల్‌రూరల్: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీయూజేఏసీ(తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ) చైర్మన్ సుల్తాన్ యాదగిరి డిమాండ్ చేశారు. అంబేడ్కర్ భవన్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదో తేదీన హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలన్నారు. చంద్రన్న, ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

◆ రైతుల మధ్య వైషమ్యాలు రేపొద్దు

నంగునూరు(సిద్దిపేట): కమలాయపల్లి వద్ద ఓటీ(ఆఫ్‌టెక్) నిర్మాణం పేరుతో రైతుల మధ్య వైషమ్యాలు రేపడం మానుకోవాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. గురువారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ రంగనాయకసాగర్ నీటిని కుడి కాలువ ద్వారా దూల్మిట్ట, జాలపల్లి, అర్జున్‌పట్ల, కమలాయపల్లి గ్రామాలకు నీటిని తరలించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. ఓటీ నిర్మాణం చేపడితే కొన్ని గ్రామాల రైతులకు సాగునీరందదని వాపోయారు. ఓటీ నిర్మాణం పనులను విరమించుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. లింగంగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ ద్వితీయ సంవత్సర పరీక్షలు..

గజ్వేల్‌రూరల్: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు గజ్వేల్‌లో గురువారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 8 కళాశాలల్లో పరీక్షలు ప్రారంభంకాగా మొదటి రోజు 1,903 మంది విద్యార్థులకు గాను 100 మంది గైర్హాజరయ్యారు. పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు.

కొండపాకలో..

కొండపాక(గజ్వేల్): స్థానిక మోడల్ స్కూల్లో 135 మంది విద్యార్థులకు గాను 133 పరీక్షలకు హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 174 మంది విద్యార్థులకు గాను 171 మంది పరీక్షలు రాశారు. మొత్తం 309 మంది విద్యార్థులకు గాను 304 మంది హాజరవ్వగా ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెండు పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు తీరును కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ పరిశీలించి తగిన సూచనలిచ్చారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాలలో వారం రోజుల క్రితం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఆరుగురు పట్టుబడ్డారు. వారిని గురువారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 8,500 జరిమానా విధించినట్లు తెలిపారు.

మరో నలుగురు..

మిరుదొడ్డి(దుబ్బాక): డ్రంకెన్ డ్రైవ్‌లో నలుగురికి పట్టుబడిన ముగ్గురికి జరిమానా, ఒకరికి ఒకరోజు జైలుశిక్ష విధించినట్లు భూంపల్లి ఎస్ఐ హరీశ్ తెలిపారు.

పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు

సిద్దిపేటకమాన్: ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో పరారీలో ఉన్న నిందితుడిని టూటౌన్ పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణంలో కొన్ని రోజులుగా ద్విచక్ర వాహనాల దొంగతనం కేసుల్లో నిందితుడైన సుదర్శన్‌ను పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. అయితే పరారీలో ఉన్న మరో నిందితుడు ఇర్కోడుకు చెందిన మహంకాళి లక్ష్మణ్‌ను టూటౌన్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకొన్నారు. అతడి వద్ద నుంచి ఓ దిచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు.

బాలలతో పనిచేయిస్తే చర్యలు

దుబ్బాకటౌన్: ఇటుక బట్టీలు, రైస్ మిల్లులు, ఇతర ప్రదేశాల్లో బాలలతో పనిచేయించేవారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. పట్టణ శివారులోని ఇటుక బట్టీలను, మల్లన్న సాగర్ ఉపకాలువలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో ఉంచాలని, కార్మికుల పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ఇటుక బట్టి నిర్వాహకులదేనన్నారు.

నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా ఉద్యమం

యూఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు రవి పిలుపునిచ్చారు. ఈ నెల 27న నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నూతన విద్యావిధానం అనేది విద్యారంగ ప్రాథమిక సుత్రాలను ఉల్లంఘించడమే అన్నారు. యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్‌ల నియామకాన్ని కేంద్రీకరించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని, అది రాష్ట్రాలకు రాజ్యాంగం కల్పించే హక్కులను వ్యతిరేకించడమే అని మండిపడ్డారు. వీసీల నియామకంలో అర్హతలు సవరించే అధికారం యూజీసీకి లేదని చెప్పారు. ఇలాంటి విద్యావిధానాన్ని విద్యార్థులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సతీశ్, జిల్లా నాయకులు కృపాకర్, ఉపేందర్, అభిలాష్, సంజు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కామర్స్ విద్యార్థులు భేష్

సిద్దిపేటఎడ్యుకేషన్: వాణిజ్యశాస్త్ర విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టును రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో వివరించిన సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత గురువారం వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారికి సర్టిఫికెట్లను అందించారు. కామర్స్ అధ్యాపకురాలు ప్రమీల పర్యవేక్షణలో ఆన్‌లైన్ షాపింగ్ పై వినియోగదారిడి అభిప్రాయం అనే అంశంపై విద్యార్థులు ప్రాజెక్టు రూపొందించారు. జిజ్ఞాస పోటీల్లో ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రదర్శించి భేష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు అధ్యాపకురాలు ప్రమీలను ప్రిన్సిపాల్, కామర్స్ విభాగాధిపతి డా.గోపాలసుదర్శనం, జిజ్ఞాస కోఆర్డినేటర్ డా.శ్రద్ధానందం, వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి తదితరులు అభినందించారు.

జీఎస్టీ చెల్లించని ఏజెన్సీకి నోటీసులు

కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జున స్వామి ఆలయానికి ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను అందిస్తున్న హిమాన్ష్ సీఆర్ఎం ఏజెన్సీ ప్రభుత్వానికి చెల్లించవలసిన జీఎస్టీ చెల్లించక పోవడంతో ఆలయ ఈఓ గురువారం షోకాజు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈఓ రామాంజనేయులు మాట్లాడుతూ జూలై 2023 నుంచి డిసెంబరు 2024 వరకు ఆ ఏజెన్సీ రూ.16,51,637 చెల్లించాలని, కాని ఇప్పటి వరకు కేవలం రూ2,40,346 మాత్రమే చెల్లించిందన్నారు. మిగతా రూ14,11,291 పదిహేన రోజులలో చెల్లించాలని, లేకపోతే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

దంతాల సంరక్షణకు జాగ్రత్తలు అవసరం

డాక్టర్ స్వామి

సిద్దిపేటఎడ్యుకేషన్: విద్యార్థులు దంతాల సంరక్షణ కోసం సరైన జాగ్రత్తలు తీసుకోవాలని దంత వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డీఎన్ స్వామి సూచించారు. దంత వైద్యుల సంఘం, స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో మెగా డెంటల్ క్యాంపు నిర్వహించారు. ఈ సదర్భంగా డాక్టర్ బాలసునీల్‌కుమార్‌తో పాటు 15 మంది వైద్యులు విద్యార్థులకు దంతాల ఆరోగ్యంపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అధ్యాపకులతో పాటు సుమారు 300ల మంది పరీక్షలు చేయించుకొన్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ జంక్‌ఫుడ్, స్వీట్లు, ఐస్‌క్రీమ్‌లు దంతాలకు హాని చేస్తాయన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత మాట్లాడుతూ విద్యార్థులు తమ దంతాల ఆరోగ్యంపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయోధ్యరెడ్డి, రాజు, రజనీకాంత్, హరిబాబు, మాజీ గవర్నర్ శ్రీనివాస్, జోన్ చైర్మెన్ సత్యానందం పాల్గొన్నారు.



అధ్యాపకుడికి దంత పరీక్ష చేస్తున్న డాక్టర్ స్వామి

మంత్రి పొన్నంకు వినతి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలం నుంచి రేగొండ, గొవర్ధనగిరి, బొడిగెపల్లె, మల్‌చెర్వుతండాలను స్థానిక సంస్థల ఎన్నికలలోపు హుస్నాబాద్ మండలంలో వీలీనం చేసేందుకు కృషిచేయాలని గొవర్ధనగిరి మాజీ ఎంపీటీసీ అయిలయ్య మంత్రి పొన్నంకు గురువారం వినతిపత్రం అందజేశారు. గత యేడాదే ఉత్తర్వులు విడుదల చేశారని, త్వరాగా చొరవ తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగుచెందారు

బీజేపీ నాయకులు

దుబ్బాకటౌన్: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందిన నేపథ్యంలో గురువారం దుబ్బాకలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. బాణ సంచా కాల్చి స్వీట్లు పంచారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్‌రెడ్డి, మల్లారెడ్డి, కిషన్, తదితరులున్నారు.

బీజేపీ నాయకుల సంబురాలు

అక్కన్నపేట(హుస్నాబాద్)/కొమురవెల్లి(సిద్దిపేట)/కోహెడ(హుస్నాబాద్)/తొగుట(దుబ్బాక)/వర్గల్(గజ్వేల్)/గజ్వేల్‌రూరల్/బెజ్జంకి(సిద్దిపేట)/సిద్దిపేటకమాన్: పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థులు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందడంతో ఆ పార్టీ నాయకులు గురువారం జిల్లా వ్యాప్తంగా సంబురాలు నిర్వహించారు. అక్కన్నపేట మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంబురాలు నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ వేణుగోపాలరావు, నరేశ్, సంపత్, రవికుమార్ తదిరులు పాల్గొన్నారు. కొమురవెల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కోహెడలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చారు. రమేశ్, వెంకటేశం,నర్సయ్య, బాపురెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, జగన్, శివకుమార్, దామోదర్‌గౌడ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొగుటలో చిక్కుడు చంద్రం, చందుగౌడ్, నర్సింహారెడ్డి, నాగరాజు, ప్రవీణ్, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు. వర్గల్‌లో బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్ శ్రీకాంత్, రమేశ్, తిరుపతిరెడ్డి, శృతి పాల్గొన్నారు. గజ్వేల్‌రూరల్‌లో పట్టణశాఖ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, అశోక్‌గౌడ్, రాములు, శివకుమార్, సాయిబాబా, వెంకటేశ్‌గౌడ్, సందీప్‌కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. బెజ్జంకిలో మహిపాల్‌రెడ్డి, మల్లేశం, రాములు, రామచంద్రం, రవి, రాజు, శ్రీదర్‌రావు, రవి కుమార్, ప్రశాంత్, శ్రీనివాస్, వేణు, సతీశ్, వీరేశం తదితరులు సంబురాలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్, వెంకట్‌గౌడ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు